విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 1-50	రు 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతోసహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ/47

విశాలాంధ్ర

704659

సంపుటి 25 సంచిక 170 | విజయవాడ 6—10—75 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

మున్సిపల్ ఎన్నికల సన్నాహాలకై ఆదేశం

హైద్రాబాద్ అక్టోబరు 5

1976 అక్టోబరు 1 వ తేదీనాటికి ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు బాధ్యతలు స్వీకరించేందుకు వీలుగా ఎన్నికల సన్నాహాలు చేయాలని రాష్ట్రప్రభుత్వం మున్సిపల్ స్పెషలాఫీసర్లకు సూచించింది

విజయవాడ మున్సిపాలిటీ పునర్వ్యవస్థీకరణకూడా 1976 సెప్టెంబరు 30 నాటికి వాయిదా వేయబడింది ఎన్నికలు జరగాల్సిన 76 మున్సిపాలిటీల జాబితా గెజిట్‌లో ప్రకటించబడింది

ఇదీలోకం

కుషీ గా యెందుకున్నావో కారణం తెలిసిందిలే మావా

పోర్టు పోలియోల మార్పు

గుజరాత్ మంత్రివర్గంలో

గాంధీనగర్, అక్టోబరు 5

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ నిన్న తమ మంత్రివర్గ సభ్యుల పోర్టు పోలియోలను మార్పు చేశారు.

108 రోజుల క్రితం అధికారంలోకి వచ్చిన జనతా ఫ్రంట్ మంత్రివర్గ సభ్యుల శాఖలను మార్పు చేయడం ఇదే మొదలు.

రాష్ట్రపతి ఫకృద్దీన్ న్యూఢిల్లీ పునరాగమనం

న్యూఢిల్లీ, అక్టోబరు 5

హంగరీ, యుగోస్లావియాలలో పర్యటన ముగించుకుని భారత రాష్ట్రపతి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ నేటి ఉదయం తిరిగి న్యూఢిల్లీ చేరుకున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, త్రివిధ సైనిక దళాధిపతులు విమానాశ్రయంలో ఆయనను స్వాగతం పలికారు.

రాష్ట్రపతి విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ తన పర్యటన పట్ల సంతృప్తి ప్రకటించారు.

హంగరీ, యుగోస్లావియా నాయకులతో తాను అనేక సమస్యలపై నిర్మొహమాటంగా చర్చలు జరిపానని తెలిపారు.

యుగోస్లావియా నాయకులతో ప్రధానంగా అలీనదేశాల కర్తవ్యంపై చర్చించానన్నారు అనేక సమస్యలపై ఉభయదేశాల వైఖరుల్లో సారూప్యత వ్యక్తమైందన్నారు

అలీన విధానాన్ని మరింత ప్రయోజనకరమూ, అర్థవంతమూ చేయడానికి ఉభయ దేశాలు కృషి చేయడానికి అవకాశం వున్నట్లు భావిస్తున్నారు.

సంయుక్త ప్రకటన

బెల్గ్రేడ్ అక్టోబర్ 5

హిందూ మహాసముద్రంలో విస్తరిస్తున్న నౌకా స్థావర నిర్మాణ కార్యకలాపాల పట్ల భారత, యుగోస్లావియాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి

భారత రాష్ట్రపతి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ పర్యటన ముగింపు సందర్భంగా విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పై విధంగా ఆందోళన వ్యక్తం చేశారు.

హిందూ మహాసముద్రం శాంతి మండలంగా పుండవలసిన అవశ్యకతను ఉభయ దేశాలు నొక్కివక్కాణించాయి

రాజకీయ గరదగోళం, ఆర్థిక అల్లకల్లోలం సృష్టించడానికి యత్నిస్తున్న విచ్ఛిన్న శక్తుల కార్యకలాపాలు నివారణకు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తీసుకున్న చర్యలను యుగోస్లావియా అధ్యక్షులు టిటో సంయుక్త ప్రకటనలో బలపరిచారు

"సామాజిక ఆర్థిక పరివర్తనకు" ప్రస్తుతం ప్రభుత్వం తీసుకుంటున్న వివిధ చర్యలకు ఆయన తోడ్పాటు ప్రకటించారు.

అలీన దేశాల్లోనూ, వర్ధమాన దేశాల్లోనూ విద్రోహ శక్తులు కొనసాగిస్తున్న ప్రమాదకర చర్యలపట్ల ఉభయ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి

అంతర్జాతీయ సహకారాభివృద్ధికి అలీన దేశాలు నిర్వహిస్తున్న పాత్రపట్ల ఫకృద్దీన్ టిటోలు సంతృప్తి వ్యక్తంచేశారు.

పర్యటనకు టిటో అమోదం

భారతదేశంలో పర్యటించవలసిందిగా రాష్ట్రపతి ఫకృద్దీన్ చేసిన ఆహ్వానాన్ని యుగోస్లావియా అధ్యక్షులు టిటో అమోదించారు

న్యూయార్క్, అక్టోబరు 5

జపాన్, దక్షిణ కొరియా హీరోహితో, నార్వే రాజు ఓల్వా నిన్న ఇక్కడకు వచ్చిన సందర్భంగా గిట్టి భద్రతా చర్యలు తీసుకొన్నారు

బోనస్ తగ్గింపు ఆర్డినెన్సును ఉపసంహరించాలి

తాడేపల్లి గూడెం ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ మహాసభలో ఎ. పి. టి. యు. సి ప్రధాన కార్యదర్శి శ్రీ కపర్దీ విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

తాడేపల్లి గూడెం, అక్టోబరు 5

అనేక పోరాటాల పర్యవసానంగా సాధించుకుని 8½ శాతం బోనస్‌ను మళ్ళీ 4 శాతానికి తగ్గిస్తూ, తిరిగి లభం వస్తేనే బోనస్ అనే చోటికి కార్మిక వర్గాన్ని నెట్టే ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం వి ఎస్. కపర్దీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 1 వ తేదీన యిక్కడ జిల్లారైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రథమ వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ ఆయన యింకా యిలా అన్నారు

విదేశీ, స్వదేశీ గుత్తపెట్టుబడిదారీ అనుకూల స్వార్థపరవర్గాలు కుట్రల ద్వారా ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నంచేసి అధికారంలోకి రావడానికి చేసిన ప్రయత్నాల్ని కార్మిక వర్గం ముందుండి ప్రతిఘటించింది దేశంలో అత్యవసర పరిస్థితిని, ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల ఎత్తుకాన్ని కార్మికవర్గం బలపరిచింది దేశంలో తలెత్తిన ఫాసిస్టు శక్తులను ఓడించటానికి ప్రభుత్వం తలపెట్టిన చర్యలన్నింటినీ కార్మికవర్గం బలపరిచింది ఉత్పత్తి పెంపుదలకు పారిశ్రామిక శాంతిని వెలికొల్పడానికి పూర్తి సహకారాన్ని ప్రకటించింది

ఫాసిస్టుశక్తులను ఓడించటానికి, కార్మికవర్గ ప్రయోజనాలను రక్షించుకోటానికి అన్ని ట్రేడ్ యూనియనుల మధ్య ఐక్యత ఐక్య కార్యాచరణ అవసరమని ఆయన అన్నారు

స్థానిక శాసన సభ్యులు శ్రీ అంజనేయులు నభను ప్రారంభిస్తూ పట్టణంలో ఎజెల సమస్యల పరిష్కారానికి కార్మికుల సమస్యల పరిష్కారానికి, పట్టణ గౌరవ ప్రతిష్టలు పెరగడానికి కార్మికుల్లో ఐక్యత అవసరమన్నారు

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఇందుకూరి సుబ్బరాజు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో కార్మికవర్గ పాత్ర గురించి వివరించారు.

జిల్లా ఆర్. టి. సి. బ్రాంచియూనియన్ కార్యదర్శి శ్రీ జాన లక్ష్మణరావు తణుకు బ్యాంకు ఎంప్లాయీస్ కో-ఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి శ్రీ వేణుగోపాల్, శ్రీ వర్మ, శ్రీ ఎస్. రామారావు ప్రభృతులు ప్రసంగించారు. పట్టణంలోని వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులుకూడా మాట్లాడారు. అనంతరం కార్యదర్శి శ్రీ జె వి సత్యనారాయణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు.

తీర్మానాలు

బోనస్ ఆర్డినెన్సును ఉపసంహరించుకోవాలని, కేంద్ర కార్మిక సంఘాలతో

[మిగతా 3 వ పేజీలో]

కేరళ ఐక్యసంఘటనను విస్తరించే అవకాశం : మంత్రి కరుణాకరన్

తిరుచూర్, అక్టోబరు 4

ప్రస్తుతం కేరళలో వున్న అధికార ఐక్యసంఘటనను విస్తరించే అవకాశం వున్నదని కేరళ హోం మంత్రి శ్రీ కె కరుణాకరన్ సూచనప్రాయంగా తెలియచేశారు

తిరుచూర్ జిల్లాలో 174 ఎకరాలమిగులు భూమిని 705 మంది హరిజనులకు పట్టాలను పంచిపెడుతూ భావ సారూప్యత గల పార్టీలను కలుపుకొనడం ద్వారా ఐక్యసంఘటనను విస్తృత పరచవచ్చు నని అన్నారు

అన్ని విషయాల్లోను ఇచ్చి పుచ్చుకునే వైఖరిని ఐక్యసంఘటనలోని పార్టీలు అవలంబించడంచేత ప్రస్తుత మంత్రివర్గం 5 సంవత్సరాలు పూర్తి కాలం మనుగడ సాగించిందని, ఇకముందు కూడా అదే వైఖరి కొనసాగిస్తే వుందని ఆయన అన్నారు

లఘు పరిశ్రమల అభివృద్ధికి కొత్త కార్పొరేషన్

తిరువనంతపురం, అక్టోబరు 4

లఘు పరిశ్రమల అభివృద్ధికి రు. 5 కోట్ల అనుమతించబడిన పెట్టుబడితో ఒక కొత్త కార్పొరేషన్ కేరళలో ఏర్పాటుచేయబడుతుంది.

పరిశ్రమల అభివృద్ధి కమిషనర్ శ్రీ కృష్ణకుమార్ ఈ కార్పొరేషన్‌కు అధ్యక్షులుగా వుంటారు.

ముఖ్యమంత్రికి జూనియర్ ఇంజనీర్ల విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టోబర్ 4

ఇంజనీరింగ్‌శాఖల సమర్థత పెరిగడానికి వీలుగా జూనియర్ ఇంజనీర్లను డివిజనల్ ఇంజనీర్లకు పర్సనల్ అసిస్టెంట్సుగా నియమించాలని ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఇంజనీర్ల అసోసియేషన్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది

నిన్న అసోసియేషన్ తరపున ప్రధాని పిహెచ్‌డికి రు. 1116 ల చెక్కును ముఖ్యమంత్రికి అందచేశారు.

ముఖ్యమంత్రిని కలుసుకున్న ప్రతినిధి వర్గానికి శ్రీ ఎస్ వి. ఆర్. కె ప్రసాదే నాయకత్వం వహించారు.

ఇరిగేషన్ శాఖలో ప్రమోషన్ల విషయంలో నిబంధనలను ఛిద్రంచేయకుండా చూడాలని కూడా వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

సి. ఐ.ఏ. లో హత్యలకై ప్రత్యేక విభాగం

వాషింగ్టన్, అక్టోబరు 5

హత్యలతోసహా ఏదో ఒక పద్ధతిలో విదేశ ప్రభుత్వాధినేతలను తొలగించేందుకు 1960 దశకం ప్రారంభంలో సి ఐ ఏ ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది

ఇరవుడు సి. ఐ ఏ మాజీ అధికారులు నిన్న ఈ విషయం బయట పెట్టారు.

సెనెట్ శాఖలకు గూఢచారి తనిఖీ చైర్మన్ ఫ్రాంక్‌చర్చ్ ఈ విషయాన్ని ధృవీకరించారు

అయితే ఇలా సి ఐ ఏ లో హత్యా విభాగం వున్నట్లు అప్పటి అమెరికా అధ్యక్షుడు కెనెడీకి తెలుసు నడానికి దాఖలాలేవీ లేవని ఆయన అన్నారు

హత్యా ఎత్నాలకి సంబంధించి అంతకు మించి ఎవరాలు తెలపడానికి ఆయన నిరాకరించారు

మాజీ సైనికుల కుటుంబ పెన్షన్ పెంచే అవకాశం

న్యూఢిల్లీ అక్టోబర్ 4

మూడోతేదీన సంతాప సిపాయుల దృష్ట్యా మాజీ సైనికుల కుటుంబ పెన్షన్, పిల్లల విద్యా అలవెన్సు మరింత ఎక్కువగా పెంచే అవకాశంవుంది

ఈ పెన్షన్ రు. 40 నుండి రు. 60 వరకు పెంచే అవకాశం వుందని ఇక్కడ మాజీ సైనికుల సమావేశంలో ప్రసంగిస్తూ సైనిక దళాధిపతి జనరల్ టి ఎన్ రైనా తెలియచేశారు

గ్రూపు ఇన్సూరెన్సు పద్ధతి ప్రవేశపెట్టడం ద్వారా సిపాయిల వితంతువుల సమస్యలు పరిష్కరించవచ్చునని ఆయన అన్నారు.

మాజీ సైనికులకు, వితంతువులకుఆయన 20 పాడి గేదెలను, 19 కుటుంబాలను, 2 అల్లిక యంత్రాలను పంచిపెట్టారు

దేశంలో ఏటా 200 కాలేజీలు

న్యూఢిల్లీ, అక్టోబరు 5

1969 - 72 మధ్య కాలంలో దేశంలో ఏటా 200 కొత్తకాలేజీలు ఏర్పాటయ్యాయి అంటే వారానికి నాలుగు కొత్త కాలేజీలు ప్రారంభమయ్యా యన్నమాట.

తగిన సన్నాహాలు లేకుండా ఇలా హడావిడిగా కాలేజీలను ఏర్పాటు చేయడం మూలంగా మంచికంటే చెడే ఎక్కువ జరిగిందని యు జి సి. వైస్ చైర్మన్ ప్రొఫెసర్ సరేష్‌చంద్ర నిన్న ఇక్కడన్నారు

అఖిలభారత ఎన్‌సార్స్ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధముగా అన్నారు

అయితే కాలేజీల సంఖ్య పెరగడంవల్ల ఉన్నత విద్య సామాన్య మానవుని అందుబాటులోకి వచ్చినమాట వాస్తవమని ఆయన అన్నారు

కొన్ని రాష్ట్రాల్లో కాలేజీలు కేవలం రెండు, మూడు ప్రాంతాల్లోనే కేంద్రీకృతమయ్యాయని ఉదాహరణకు యు పి లోని 32 పట్టణాల్లో రాష్ట్రంలోని మొత్తం కాలేజీల్లో 36 శాతం కేంద్రీకరించబడ్డాయని తెలిపారు

గిరిజన సాగుదార్లకు రక్షణకై విజ్ఞప్తి

బెల్లంపల్లి, అక్టోబరు 5

ఆదిలాబాద్ జిల్లా కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన ఒక ప్రతినిధివర్గం నిన్నటంబర 30 న మంచిర్యాలలో రెవిన్యూ మంత్రిని కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించింది.

గిరిజన సాగుదార్లకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతంగా కలిగివున్న భూస్వాములను వాటినుండి తొలగించాలని, అలాంటి భూములను, పరిమితికి మించి మిగిలివున్న భూములను భూములులేని గిరిజన, హరిజన, యితర పేదకుటుంబాలకు పంచిపెట్టాలని మెమొరాండంలో కోరారు.

భూసంస్కరణల కమిటీలలో, 20 అంశాల కార్యక్రమం అమలు కమిటీలలో రాష్ట్ర స్థాయినుండి బ్లాకు స్థాయి వరకు అన్ని పార్టీలకు తగిన ప్రాతినిధ్యం యివ్వాలని డిమాండ్ చేశారు.

తక్షణ అవసరపు చర్యలు గైకొనగలనని మంత్రి ప్రతినిధివర్గానికి హామీ యిచ్చారు.

ప్రతినిధివర్గంలో శ్రీయుతులు జె కుమారస్వామి, ఎస్ వి. నరసింహారావు వి. టి అల్లాహోం వున్నారు.

బెల్లంపల్లిలో 2 వేల మందితో కాంగ్రెస్, కమ్యూనిస్టు సంయుక్త ప్రదర్శన

అత్యంత ఉత్సాహపూరితంగా ఆదిలాబాద్ జిల్లా ఫాసిస్టు వ్యతిరేక సదస్సు ముగింపు సందర్భంగా

బెల్లంపల్లి, అక్టోబరు 5

బెల్లంపల్లిలో ఈ నెల 4 న తేదీన ఆదిలాబాద్ జిల్లా ఫాసిస్టు వ్యతిరేక సదస్సు ఉత్సాహపూరితంగా జరిగిన సందర్భంగా కాంగ్రెసు కమ్యూనిస్టుపార్టీల సంయుక్త ప్రదర్శన నిర్వహింపబడింది

ఎర్రజెండాలు, త్రివర్ణ పతాకాలు చేబూని కార్మికులు మహిళలు, విద్యార్థులు యువజనులు 2 వేల మందికిపైగా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎం అర్జునరావు, ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జి నరసింహారెడ్డి ప్రదర్శనలో పాల్గొన్నారు

ఉదయం 11 గంటలకు రామాటాకీసులో కళ్యాణఖని, బెల్లంపల్లి ప్రజానాట్యమండలి కళాకారుల పాటల కార్యక్రమంతో జిల్లా ఫాసిస్టు వ్యతిరేక సదస్సు ప్రారంభమైంది

సదస్సుకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎం అర్జునరావు అధ్యక్షత వహించారు సదస్సులో 000 మంది పాల్గొనగా, హాలు నిండినందున వందలాదిమంది హాలుబైట నిలిచివున్నారు

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ నరసింహారెడ్డి సదస్సునుప్రారంభిస్తూ దేశంలోఫాసిస్టు శక్తులను ఓడించేందుకు ప్రజాస్వామిక శక్తులన్నీ ఏకంకావలసిన అవసరాన్ని నొక్కివక్కాణించారు అభివృద్ధి విరోధకశక్తుల పాశవిక హత్యాకాండకు బంగ్లాదేశ్ అయన కుటుంబం బలైపోయిన ఘటనను అయన గుర్తుచేశారు.

జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ గంగాధర్ అత్యవసర పరిస్థితి పూర్వావస్థలను వివరిస్తూ 48 సంవత్సరాల స్వాతంత్ర్యాన తరం నిజంగా ప్రగతిశీల శక్తులకు, అభివృద్ధి విరోధక శక్తులకు మధ్య పోరాటం ప్రారంభమైన నూతన పరిస్థితి ఆవిర్భవించిందనీ ఈ పోరాటంలో కాంగ్రెసు, కమ్యూనిస్టు, ఇతర ప్రజాస్వామిక శక్తుల ఐక్యత నాదించబడితే ప్రగతిశీల శక్తులు విజయం సాధించితీరుతాయన్నారు.

జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ టి నాగయ్య 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రాధాన్యతను వివరిస్తూ, కాంగ్రెస్, కమ్యూనిస్టు ఐక్యత మరింత బలపడినట్లయితే దాని అమలు సుసాధ్య మవుతుందన్నారు.

యువజన కాంగ్రెస్ నాయకులు శీయతులు మహ్మద్ సిద్దిక్, డి నర్సయ్య యువజన సంఖ్యా నాయకులు శ్రీయతులు జి మల్లేష్, సి హెచ్ నర్సయ్య కూడా మాట్లాడారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ జె కుమారస్వామి యీ సదస్సు ప్రాముఖ్యతను వివరిస్తూ, దీన్ని విచ్ఛిన్నం చేయాలని కొందరు స్వార్థపరులు ప్రయత్నించి విఫలురయ్యారన్నారు

ఐ ఎన్ టి యు సి నాయకులు శ్రీపరహబల్లి మాట్లాడుతూ నూతన ఆర్థిక కార్యక్రమం సమర్థవంతంగా అమలుజరిపించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలన్నా జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ వి రమణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ కమ్యూనిస్టుపార్టీల సంయుక్త ఆధ్వర్యాన ఎంతో ఉత్సాహపూరితంగా సదస్సు జరగడం అదిలాబాద్ జిల్లాలో ఒక చరిత్రాత్మక ఘటనేనన్నారు కాంగ్రెస్ నాయకులు శ్రీ శ్రీనివాసరావు కూడా మాట్లాడారు

శ్రీ అర్జునరావు తమ అధ్యక్షోపన్యాసంలో స్వార్థపర, బూస్వామ్య వర్గాలు యీఆర్థిక కార్యక్రమం అమలును విచ్ఛిన్నం చేయజూస్తున్నాయన్నారు ఈ కార్యక్రమం పూర్తిగా అమలు జరిగినట్లయితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గొప్ప మార్పు వస్తుందన్నారు

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె రాజమల్లు పంపిన సందేశాన్ని సభలో చదివారు

ముఖ్యమంత్రి రహ్మాన్ హత్యను గర్హిస్తూ, దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకునేహక్కు తనకుందనే పోర్ ప్రకటనను తీవ్రంగా ఖండిస్తూ, డిగోగార్షియామండి అమెరికా సైనిక స్థావరాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు జరపాలని కోరుతూ కమ్యూనిస్టు, కాంగ్రెసుపార్టీల, యితర ప్రజాస్వామిక శక్తుల ఐక్యతవల్ల హర్షం ప్రకటిస్తూ కాంగ్రెసునాయకులు శ్రీ యం. రాజమల్లు ప్రవేశపెట్టిన తీర్మానాలను సదస్సు ఏకగ్రీవంగా అమోదించింది.

కాంగ్రెసు, కమ్యూనిస్టు ఐక్యత వల్లనూ ఫాసిస్టుశక్తుల కుట్రలు సఫలంచేయాలనే వీరాదాలు సభకు ముగింపునలికాయి.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సంతాపం

కామరాజ్ మృతికి

న్యూఢిల్లీ అక్టోబరు 5

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడిక్కడ సమావేశమై నిండికేట నాయకులు, ఎ ఐ సి సి మాజీ అధ్యక్షులు కామరాజ్ నాడార్ మృతివట్ల సంతాపం వ్యక్తం చేసింది.

"పాత మిత్రుడు దృఢమైన దేశభక్తుడు నిజమైన గాంధేయుడు అని ఆయన కు నివాళులర్పించింది

సమావేశానికి ప్రధాని శ్రీమతి గాంధీ బాబూజగజీవన్‌రామ్, ఉమాశంకర్ దీక్షిత్ త్రిపాఠీ, పి. వి నరసింహారావులు హాజరయ్యారు

కామరాజనాడార్ ఎప్పుడూ స్వార్థం కోసం ప్రాకులాడిన వ్యక్తికాదని ప్రజల కోసం తనను తాను అంకితం చేసుకున్న వ్యక్తి అని వర్కింగ్ కమిటీ తీర్మానంలో పేర్కొంది

షెడ్యూల్ కులాల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

హైద్రాబాద్ అక్టోబరు 5

ఆంధ్రప్రదేశ్‌లోవున్న 81 వేల మంది మెట్రిక్ పైతరగతుల షెడ్యూల్ కులాల విద్యార్థులకు 1974-75 సంవత్సరంలో రు. 1,16,30,000 మేరకు స్కాలరు షిప్పులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

ప్రస్తుత సంవత్సరం మరో 4 కోటి 00,000 మంజూరుచేసింది ఈ మొత్తం-కన్న అనేకంగా ఖర్చుయినట్లయితే యీ ఎత్తకం క్రింద రాష్ట్రానికి అమొత్తాన్ని కేంద్రం యిస్తుందని అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు. ఈ పథకంద్వారా 30 వేల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారని భావించబడుతూ ది నిర్మితమైన ఆదాయాల పరిధిలోవున్న మెట్రిక్ పైతరగతి షెడ్యూల్డు కులాల విద్యార్థులందరికీ ప్రయోజనం కలిగించేందుకు యీ ఎత్తకం వుద్దేశింపబడింది

రాష్ట్రంలో షెడ్యూల్ కులాలకు రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ స్కాలర్ షిప్పులకు గాను ప్రస్తుత సంవత్సరానికి రాష్ట్రప్రభుత్వం రు 74.30 లక్షలు మంజూరు చేసింది.

నిరంతర నిఘా ఇప్పటికీ అవసరం

హోం మంత్రి హెచ్చరిక

పనాజీ, అక్టోబరు 5

అత్యవసర పరిస్థితి అనంతరం సంతృప్తికర పరిణామాలు అభివృద్ధి చెందిన మాట వాస్తవమే అయినా, అంతమాత్రాన సంతృప్తి చెందరాదని కేంద్ర హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న యిక్కడ అన్నారు.

మహారాష్ట్ర, గుజరాత్, గోవాలతో ఏర్పాటైవున్న పశ్చిమ మండల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

రహస్య జీవితం గడుపుతున్న కొన్ని శక్తులను పట్టుకోడానికి వారి ప్రణాళికలను ప్రచార యంత్రాంగాన్ని పట్టుకోడానికి నిరంతరం నిఘా వుంచాలని హెచ్చరించారు

సంఘ వ్యతిరేక, జాతీయ వ్యతిరేక శక్తులపై ఒకవైపు కఠిన చర్యలు తీసుకుంటూనే, దట్టానికి లోబడి ప్రవర్తించే వారిని రక్షించే విషయంపై జాగ్రత్తతీసుకోవాలని శ్రీ బ్రహ్మ అన్నారు.

అధికార దుర్వినియోగాలను వేడింపులను నిరోధించడానికి అవశ్యకతను రాష్ట్రప్రభుత్వాలు గుర్తించి పాటుపడాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

అత్యవసరపరిస్థితి అనంతరం ఆర్థిక రంగంలో హర్షదాయకమైన మార్పులు జరిగాయని, 20 అంశాల కార్యక్రమం ఇ. సం పరు భాగ పెరిగింది.

ప్రజాస ఉద్దేశం పేద ప్రజల, బలహీన వర్గాల జీవన పరిస్థితిని బాగుపరచడమేనని హోం మంత్రి అన్నారు.

వర్ధమాన దేశాల్లో నిరుద్యోగ భూతం

జెనీవా అక్టోబరు 5

వర్ధమాన దేశాల్లో వచ్చే పాతికేళ్ళలో 7.0 కోట్ల మందికి కొత్తగా ఉపాధి సౌకర్యాలు కల్పించవలసివుంటుంది. ప్రస్తుతం వర్ధమాన దేశాల్లో 30 కోట్ల మంది నిరుద్యోగులున్నారు.

అంతర్జాతీయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి ఫ్రాన్సిస్ బ్లాంకర్డీ అనియూ ప్రాంత సమావేశంలో సమర్పించిన పత్రంలో పై విషయం తెలిపారు.

బంగారం ధర పెరుగుదల

బొంబాయి అక్టోబరు 4

ఈ వారం బొంబాయి మార్కెట్‌లో బంగారం ధర భాగ పెరిగింది.

ప్రధాని-ప్రతినిధిగా మహమ్మద్ యునూస్ నియామకం

న్యూఢిల్లీ, అక్టోబరు 5

వాణిజ్య మంత్రిత్వశాఖ కార్యదర్శిగా పనిచేసి గత సంవత్సరం రిటైర్ అయిన శ్రీ మహమ్మద్ యునూస్‌ను ప్రధాన మంత్రికి ప్రత్యేక ప్రతినిధిగా నియమించారు.

శ్రీ యునూస్ వక్ఫ్ అందుకు సంబంధించిన విషయాలనుకూడా చూస్తారు.అయన గౌరవ హోదాలో పని చేస్తారు సంవత్సరానికి ఒక రూపాయి వేతనాన్ని సూత్రప్రాయంగా తీసుకుంటారు.

శ్రీ యునూస్ భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు.క్విట్ ఇండియా ఉద్యమంలో జైలుకు వెళ్ళారు 1947 లో విదేశాంగ శాఖలోచేరి, భారత ప్రతినిధివర్గానికి అనేక దేశాల్లో నాయకత్వం వహించారు

అయన రిటైర్ అయ్యేనాటికి 1971 నుండి 1971 వరకు వాణిజ్య మంత్రిత్వశాఖలో కార్యదర్శిగా పనిచేశారు

క్రోమెట్ గని కార్మికులకు కనీస వేతనాలు

న్యూఢిల్లి అక్టోబరు 5

దేశంలోని క్రోమైట్ గనులలో పనిచేసే కార్మికులకు నిపుణులైన వారికి రోజుకు రు. 6-70, సెమీస్కిల్డ్ పనివారికి రు. 7 25 కనీస వేతనాలుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది

నిపుణులుకాని పనివారికి రోజుకు రు. 5-80 వుండాలని కూడా నిర్ణయించినట్లు ఒక ప్రభుత్వ ప్రకటన తెలిపింది.

ఈ కనీస వేతనాలు కంట్రాక్టరు నియమించే పనివారికి కూడా వర్తిస్తాయని ప్రకటన పేర్కొంది.

ఈ ప్రకటన సెప్టెంబరు 2 న విడుదల చేయబడింది

అధికార గెజిట్‌లో ప్రచురించబడిన తేదీ నుండి మూడునెలల తర్వాత యీ సవరింపు అమలుచేయబడుతుంది

విదేశీ విడిభాగాల స్వాధీనం

కొచ్చిన్ అక్టోబరు 5

బొంబాయినుండి స్థానిక పరిశ్రమలకు అందజేయబడిన విడిభాగాలకు సంబంధించిన రెండు కేటాయింపులను కొచ్చిన్ కస్టమ్స్ అధికారులు శుక్రవారంనాడు స్వాధీనం చేసుకున్నారు.

విశాలాంధ్ర

1975 అక్టోబరు 6 సోమవారం

విశ్వవిద్యాలయాలలో విదేశీ ప్రభావాలు

వివిధ దేశాలలో విద్యా విషయక గ్రాంటులను యిస్తూ ఆయా విశ్వ విద్యాలయాలలో వివిధ విషయాలపై పరిశోధనలు అధ్యాపకుల, విద్యార్థుల ఆదాన ప్రదానాలు మొదలగు కార్యక్రమాలు నిర్వహించుతున్న అమెరికా సంస్థ "ఫోర్డ్ ఫౌండేషన్" అమెరికా గూఢచారి సంస్థ సి ఐ. ఎ అనేక ఉపాంగాలలో ఒక ఉపాంగమని చాలా కాలం క్రితమే వెల్లడైంది.

సి ఐ ఎ గూడుపుఠాణీల గురించి దాని ఉపాంగాల గురించి అమెరికాలో జరుగుతున్న విచారణలు, అమెరికా పత్రికలలో వెలువడుతున్న వార్తలనుబట్టే ఇది మనకు తెలియవచ్చింది.

వర్తమాన దేశాలలోని అనేక యితర యిబ్బందులతో పాటు విద్యాభివృద్ధికి, పరిశోధనల అభివృద్ధికి ఆయా దేశాలు ఎదుర్కొంటున్న యిబ్బందుల పరిష్కారం పేరుతో ఇటువంటి ఫౌండేషన్లు ఈ విధంగా జొరబడటం జరుగుతూంది

ఒక్క ఫోర్డు ఫౌండేషన్ మాత్రమే కాదు ఇంకా అనేక రకాల పేర్లతో వర్తమాన దేశాలలోని విద్యాసంస్థలలో సామ్రాజ్యవాద దేశాల "కుహనా విద్యా సహాయక" సంఘాలు తిష్టవేసి పైకి నిరపాయకరంగా-ఆయా దేశాల జాతీయ ప్రయోజనాలకు విపత్కరంగాఉండే అనేక కార్యక్రమాలనునడిపిస్తున్నారు

వివిధ ఖండాలకు పక్షుల రాకపోకలపై ఇటీవల కొన్ని విదేశీ సంస్థలు భారత దేశంలోని పరిశోధనా సంస్థల సాయంతో కొన్ని పరిశోధనలు జరిపినవి.

ఇందులో పైకి ఎట్టిదురుద్దేశ్యమూ ఉన్నట్టు కనపడదు. కాని ఆయా పక్షుల గమనాన్ని బట్టి తమకు అవసరమైనప్పుడు ఆపక్షుల ద్వారా విషక్రిములను పంపించడానికి తగు సమాచారం సేకరించడం కోసమే సి.ఐ ఎ ఈ పరిశోధన జరిపించిందంటే మనం నమ్మగలమా? ఏదో ఖండాతర సంచార స్వభావంకల పక్షులకు సంబంధించిన అత్యంత ఆసక్తికరమైన పరిశోధనగా పైకి కనుపించే దీని వెనక ఇంత నిగూఢ మృత్యు ప్రసార ప్రక్రియ పరిశోధన యిమిడి ఉంది

"భారత దేశపు ఎన్నికలలో కులతత్వ ప్రభావం" అన్న అంశంపై ఇదే విధంగా జరుపబడిన మరొక పరిశోధన, కులతత్వాలను రెచ్చగొట్టి భారత జాతీయ సమైక్యతను ఎలా విచ్ఛిన్నం చేయవచ్చు అన్న విషయంపై బోలెడంత సమాచారం యివ్వగలదు. ఏ రాష్ట్రంలో ఏ కులానికి పదవీ రాజకీయాలలో ఆధిపత్యం ఉంది? ఏ కులాలమధ్య ఏయే వైషమ్యాలున్నాయి మున్నగునవి ఎంత విషపూరితమైన విచ్ఛిన్నకర ఆయుధాలు? ఇటీవల మన దేశంలో భాషా, ప్రాంతీయ వైషమ్యాలను రెచ్చగొట్టే ఉద్యమాలు జాతీయ విచ్ఛిన్నకర పాత్ర నిర్వహించ గల్గాయంటే ఇటువంటి జాతీయ వ్యతిరేక పరిశోధనను రంగరించి ప్రయోగించిన వారి "పుణ్యం" తక్కువ అనడానికి వీలులేదు ఆంధ్ర వేర్పాటు ఉద్యమానికి తయారైన ఒక "బ్లూప్రింటు" వెనుక విదేశీ శక్తుల ప్రచ్ఛన్నహస్తం గుర్తించబడింది

దురదృష్టకర విషయం ఏమంటే ఈ నాటికీ మన విశ్వ విద్యాలయాలూ, మన విద్యా సంస్థలు పరిశోధనా సంస్థలు మన దేశ ఆర్థిక, సామాజిక విప్లవ క్రమంలో ఒక భాగం కాలేదు. క్రియాశీల పాత్ర నిర్వహించడంలేదు ప్రజల జీవితానికి, సామాజిక పరిస్థితులకు బహుదూరంగా, ఆకాశహర్మ్యాలలోనే ఉండిపోతున్నాయి. ప్రగతిశీల భావాలకు. కాక ప్రతీప భావాలకు, కాలదోషం పట్టిన భావాలకు కేంద్రాలుగా ఉంటున్నాయి. విదేశీ శక్తులకు ఆటపట్టుకావడానికి సారవంతమైనభూములుగాఉన్నాయి

మన విద్యావిధానం ఈనాటికీ మన జాతీయ లక్ష్యాలైన, లౌకిక ప్రజాస్వామ్యం, సోషలిజాలకనుగుణ్యంగా పునర్వ్యవస్థీకరించబడలేదు ఆ విధమైన మౌలికమైన మార్పురాకుండా చేయడం కూడా సామ్రాజ్యవాద దేశాల, పెట్టుబడిదారీ దేశాల విద్యా సహాయక సంస్థల ఉద్దేశ్యం.

మన విశ్వ విద్యాలయాలలో విదేశీ ప్రభావాల దుష్ఫలితం ఎంత ఉన్నదో ఇటీవల వైస్ఛాన్సిలర్ల మహాసభలలో ప్రధాని ఇందిరాగాంధీ హెచ్చరించారు ఈ విదేశీ ప్రభావం ఎంత లోతుగా వేళ్లూని ఉన్నదో, ఆమూలాగ్రంగా ఆచూకీ తీయాలి ఇటువంటి విషప్రభావం ఎంత త్వరిగా నిర్మూలించితే విద్యారంగానికి, దేశానికి అంత శ్రేయస్కరం.

బ్రాకెట్ ఆట కేంద్రమైన ఇంటిపైదాడి

విజయవాడ అక్టోబరు 4

బ్రాకెట్ ఆటకు కేంద్రంగా మారిపోతున్న వ్యాపారం ఒకేటలోని ఒక యింటిపై ఆకస్మికంగా దాడి జరిపి ఇ 6 వేల నగదు న ఇటీటు అక్రమపుస్తకాలు స్వాధీనం చేసుకున్నారు.

గుడివాడ, కాజేపల్లి గూడెం, రాజమండ్రి మార్కాపురం ఒంగోలు గుంటూరు మొ లైన పట్టణాలలో బ్రాకెట్ ఆటకు యిక్కడనుండి నెంబర్లు విడుదలవుతున్నాయని పోలీసులు భావిస్తున్నారు జూదగృహం నిర్వహించే పులిపాటి వెంకటేశ్వరరావు దొరకలేదు అతని భార్య, సహాయం లక్ష్మి చెరు

ఇన్స్పెక్టర్ శ్రీ వి వెంకటేశ్వరరెడ్డి, కమ్యూనిటీ ఇన్స్పెక్టరు శ్రీ కృష్ణారావులు దాడి చేశారు

ప్రొడక్టివిటీ కౌన్సిల్ ఆఫీసు బేరర్లు

విజయవాడ అక్టోబర్ 5

ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ కార్యవర్గం సమావేశమై కొత్త ఆఫీసు బేరర్లను ఎన్నుకొన్నది

అధ్యక్షులుగా శ్రీ వి గురుస్వామి శ్రీ వి వి జి రాజు గౌరవ కార్యదర్శిగా శ్రీ వి డి యస్. ప్రకాశంపంతులు ఎన్నికయ్యారు

భారత, అమెరికా సంయుక్త వాణిజ్య మండలి ఏర్పాటు

ఆర్థికకమిషన్ సమావేశంలో పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబరు 4

భారత అమెరికాలమధ్య వాణిజ్యం, పెట్టుబడుల అభివృద్ధికిగాను సంయుక్త వాణిజ్యమండలి ఏర్పాటును గురించి సోమవారంనాడు వాషింగ్టన్‌లో ప్రారంభం కానున్న భారత్ అమెరికా సంయుక్త ఆర్థిక కమిషన్ సమావేశంలో పరిశీలించవచ్చునని తెలుస్తున్నది

సంయుక్త కమిషన్ నియమించిన మూడు ఉపసంఘాల సిఫారసులను ఈ సమావేశంలో పరిశీలించడం జరిగుతుందని భవిష్యత్‌లో రెండు దేశాలమధ్య సహకారానికి అనుసరించవలసిన పద్ధతులను రూపొందిన గలదని నేడిక్కడి విడుదల చేసిన అధికార ప్రకటన పేర్కొన్నది

ఆర్థిక వాణిజ్య సహకారానికి సంబంధించిన ఉపసంఘం సంయుక్త వాణిజ్య మండలి ఏర్పాటు ప్రతిపాదన చేసింది

సంయుక్తఆర్థికకమిషన్ సమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధివర్గానికి ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నాయకత్వం వహిస్తారు.

రెండు దేశాల ప్రభుత్వాలమధ్య, ప్రభుత్వాలు, ప్రయివేటుకంపెనీలమధ్య వాణిజ్య విస్తరణకు సంబంధించిన షరతులకు సమావేశం తుదిరూపం యివ్వవచ్చునని తెలుస్తున్నది.

భారత ప్రతినిధివర్గంలో శ్రీ యు తులసి శ్రీ జి వార్డ్‌నాథ్ రెడ్డి యం. జి కౌల్, వి డి, వాగచౌదరిలు వుంటారు.

రామగుండం థర్మల్ స్టేషన్

ఇంధన శాఖ ప్రతిపాదన

న్యూఢిల్లీ, అక్టోబరు 4

ఆంధ్రప్రదేశ్‌లోని రామగుండం, తమిళనాడులోని నైవేలీ ప్రాజెక్టు ప్రాంతాలలో ఆయా ప్రాంతాలలోని గనులకు దగ్గరి స్థానాలను బట్టి ఆర్థిక సీతిగతులను బట్టి సూపర్ థర్మల్ స్టేషన్‌ను స్థాపించే విషయంపై తర్వాత తీసుకోవచ్చునని ఇంధన మంత్రిత్వశాఖ ప్రతినిధి నేడు చెప్పారు

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు వెయ్యి మెగావాట్ల సూపర్ థర్మల్ స్టేషన్ స్థాపనకు అవసరమైన పరిస్థితిని ఏర్పాటు చేయలేకపోయాయని, అందుచేత మంత్రివర్గం స్థలనిర్ణయం విషయంలో ఎట్టి నిర్ణయం చెయ్యలేకపోయిందనీ అన్నారు.

నైవేలీలో లభించే లిగ్నైటు బొగ్గు తక్కువ రకానికి చెందిందనీ, రామగుండం వద్ద లభించే బొగ్గుకూడా తక్కువ రకానికి చెందినదని చెప్పారు.

అయితే రెండు ప్రాంతాలలోను సూపర్ థర్మల్ కేంద్రం స్థాపనకుగల అవకాశాలను ప్రవంత బ్యాంకుకు తెలిపినట్లు సదర్న్‌గ్రిడ్‌వద్ద కోర్బావద్ద 2000 మెగావాట్ల థర్మల్‌విద్యుత్ కేంద్రం నిర్మాణానికి పరిశీలనకు తూర్పు వైపున 1200 మెగావాట్ల కేంద్రం నిర్మాణానికిగల అవకాశాలను తెలియపరచినట్లు చెప్పారు.

పై నాలుగు ప్రాజెక్టులకు ప్రవంత బ్యాంకు సహాయం కోరడం జరిగింది ప్రస్తుత ధరలమేరకు రు 2000 కోట్లు అవుతాయనీ అంచనా వేయబడింది ప్రవంత బ్యాంకు వచ్చేనెలలో అధ్యయన బృందాన్ని పంపబోతోంది అని చెప్పారు

వేయిమంది రాజకీయ ఖైదీల విడుదల

బంగ్లా ప్రభుత్వంచే

ఢాకా, అక్టోబరు 4

బంగ్లాదేశ్ ప్రభుత్వం నేడు వేయిమంది రాజకీయ ఖైదీలను విడుదల చేసిందని అధికార ప్రకటన తెలియజేసింది

కొంతమంది రాజకీయ ఖైదీలకు విధించిన మరణశిక్షలను, 14 సంవత్సరాల శిక్షలు శిక్షా తగ్గించడం జరిగిందని, మరి కొంతమందికి శిక్షలను తగ్గించడం జరిగిందని అధికార ప్రకటన తెలిపింది

16 సంవత్సరాలకు పు, 10 సంవత్సరాల పైబడిన ఖైదీలను, కౌన్సర్‌తో, క్షయ వ్యాధులతో బాధపడుతున్న ఖైదీలను విడుదల చేసినట్లు మరో అధికార ప్రకటనలో తెలిపారు

వాల్తేరు స్టేషన్‌లో 2 కిలోల బంగారం స్వాధీనం

విశాఖపట్నం, అక్టోబరు 4

గతరాత్రి వాల్తేరు స్టేషన్‌కు హౌరా నుండి మద్రాసు వెడుతున్న హౌరా ఎక్స్‌ప్రెస్‌లోని యిద్దరు ప్రయాణీకులనుండి సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు 2 కిలోల మద్దిన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు

వీరిద్దరూ విజయనగరం నుండి 1 14 లక్షల రూపాయల విలువచేసే యీ బంగారాన్ని తీసుకువెళుతున్నారని సెంట్రల్ ఎక్సైజ్ అసిస్టెంటు కలక్టర్ శ్రీ యం ధర్మయ్య నేడు చెప్పారు వారిని అరెస్టు చేశారు

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిదులు

బ్యాంక్‌లకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైద్రాబాద్ అక్టోబరు 4

వెనుకబడిన ప్రాంతాలు బలహీనవర్గాల అభివృద్ధికి బ్యాంకులు మరిన్ని నిధులను సమకూర్చాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విజ్ఞప్తి చేశారు.

బ్యాంకింగ్ వ్యవస్థపై దక్షిణప్రాంతం పరిశీలన సంప్రదింపుల కమిటీ కృతీయసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో బ్యాంకుల దృక్పథం ప్రోత్సాహకరంగా లేదని అన్నారు.

అఖిలభారత స్థాయినగల రుణాలు మంజూరు చేసే సంస్థలు తమ మొత్తం రుణ సహాయంలో ఆంధ్రప్రదేశ్‌కు రు 60 శాతం మాత్రమే యిచ్చాయని అన్నారు

రాష్ట్రంలో రానున్న మూడు సంవత్సరాలలో 982 బ్యాంకు బ్రాంచీలను ఏర్పాటు చేయాలని తమ ఎత్తుపం రిజర్వుబ్యాంకుకు సూచించిందని చెప్పారు.

సమావేశంలోని బలహీన వర్గాల పరిస్థితిని మెరుగుపరచేందుకు బ్యాంకింగ్ రంగం మరింత పెద్ద ఎత్తున కృషిచేయాలని అన్నారు.

సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థలకు రుణాలను అందజేసే విషయంలో హిందూ బ్యాంకులు చూపిస్తున్న ప్రోత్సాహకరంగా లేదని అయితే యీ రంగానికి యింత వరకు బ్యాంకులు అందజేసిన సహాయానికి ప్రాధాన్యత లేదని కాను చెప్పలేనని అన్నారు

ఆర్థిక మంత్రి శ్రీ పి రంగారెడ్డి మాట్లాడుతూ స్వయం ఉపాధి కల్పనా పథకాలకు ఆర్థిక సహాయం చేయడంలో బ్యాంకులు నిర్వహించిన పాత్రను ప్రశంసించారు. అయితే రుణాలను పొందడంలోనూ తిరిగి చెల్లించే పద్ధతుల విషయంలోనూ లక్షం బలహీనులు చిక్కులను ఎదుర్కొంటున్నాయని అన్నారు లఘుపరిశ్రమల అవసరాలను అంచనా వేయటానికి సర్వే బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

దరఖాస్తులను త్వరితంగా పరిశీలించేందుకు కాలపరిమితిని నిర్ణయించాలని అన్నారు

బ్యాంకుల యాజమాన్యం బోర్డులలో స్వయం ఉపాధిగల వారికి, చేతివృత్తులవారికి ప్రాతినిధ్యాన్ని పెంచాలని అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం

సమావేశాన్ని ప్రారంభించిన కేంద్ర ఆర్థికశాఖమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వాణిజ్యబ్యాంకులు, సహకారసంఘాలు మాతనంగా ఏర్పాటు చేయబడిన గ్రామీణ బ్యాంకులు సమన్వయంగా పనిచేయాలని అన్నారు మొత్తం వ్యవసాయ రంగానికి, గ్రామీణ రంగానికి అవసరమగు ఆర్థిక సహాయం చేసేందుకు యీసంస్థలు సమన్వయంగా కృషిచేయాలని అన్నారు.

దక్షిణ భారతంలోనూ త్వరలో గ్రామీణ బ్యాంకులను ఏర్పాటు చేస్తామని అన్నారు

విధుల సమీకరణ విషయంలో మినహా బ్యాంకింగ్ సౌకర్యాలు దక్షిణ రాష్ట్రాలలో తగినంతగా వున్నాయని అన్నారు.

1975 జూన్ చివరినాటి అంతనాలనుబట్టి అఖిలభారత స్థాయిలో ప్రతి 20 వేల జనాభాకు ఒక బ్యాంకు బ్రాంచి వుండగా యీ ప్రాంతంలో ప్రతి 23 వేల మందికి ఒక బ్రాంచి వుందని చెప్పారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పరిస్థితి వేరుగా వు దని చెప్పారు.

తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో అధికంగా బ్రాంచీలను ఏర్పాటు చేసేందుకు బ్యాంకులు ప్రాధాన్యత యిస్తున్నట్లు తనకు తెలిసిందని అన్నారు, దీన్ని త్వరితం చేయాలని అన్నారు

వర్కింగ్ గ్రూపు ఏర్పాటుకు నిర్ణయం

బ్యాంకింగ్ సౌకర్యాలకు సంబంధించిన కొన్ని సమస్యలను పరిశీలించేందుకు వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది

వాణిజ్య బ్యాంకులు నిర్వహించవలసిన నిర్దిష్టమైన నిధులు, రుణాల సంఖ్యలో బ్యాంకులు అనుసరించవలసిన జాతీయ విధానం తదితరాలను ఈ గ్రూపు పరిశీలిస్తుంది

లాటరీల నిర్వహణకు స్వచ్ఛంద సంస్థలకు అనుమతి

ముఖ్యమంత్రి వెల్లడి

హైద్రాబాద్, అక్టోబరు 4

వంశీమ కార్యక్రమానికు నిధులు సమకూర్చుకొనే నిమిత్తం లాటరీలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు, గుర్తింపుపొందిన సంస్థలకు అనుమతి యిస్తామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ ఎలేకరులతో మాట్లాడుతూ తెలిపారు

ప్రభుత్వం తరంత తానుగా యిక ముందు లాటరీలు నిర్వహించబోదని అన్నారు.

కలు, సారాదుకాణాల తాలగింపు

మద్యనిషేధానికి సంబంధించి కేంద్రం ప్రకటించిన 12 అంశాల కార్యక్రమానికి అనుగుణంగా రాష్ట్రంలో కల్లు సారాదుకాణాలను దూరంగా తొలగించడం జరుగుతుందని చెప్పారు

ఈ సంవత్సరం ఎక్సైజు రాబడి రు, 84 కోట్లు వుండగలదన్నారు గత సంవత్సరం రాబడి రు 62 కోటు

కొత్తగా కల్లు సారా దుకాణాలను, బార్‌లను ప్రారంభించటానికి అనుమతి యివ్వరాదని అన్నారు

ఉచిత నేత్ర చికిత్సా కేంద్రం ప్రారంభం

విజయవాడ, అక్టోబరు 3

విజయవాడ లైన్స్ క్లబ్ నిర్వహించే ఉచిత నేత్ర చికిత్సా కేంద్రాన్ని ఎమ్ కలెక్టరు శ్రీ వి వి యస్. రెడ్డి నేడిక్కడి ప్రారంభించారు

ప్రారంభోత్సవ సభకు కలెక్టర్ అధ్యక్షత శ్రీ టి వి హనుమంతరావు అధ్యక్షత వహించారు ప్రభుత్వ హాస్పటల్ సర్జన్ డాక్టర్ కేశవమాకృష్ణ ప్రసంగిస్తూ కళ్ళ ఆపరేషన్లకు మొబైల్ క్లినిక్‌ను ఏర్పాటు చేయటానికి సేవాసంస్థలు సహాయపడగలవని విజ్ఞప్తి చేశారు

వాతబస్తీలోని హిందూ హైస్కూలులో నిర్వహిస్తున్న యీ కేంద్రంలో యింత వరకు 600 మందిని పరీక్షించారు. 150 ఆపరేషను చేయడానికి ఏర్పాటు చేయబడ్డాయి ప్రభుత్వ హాస్పటల్ వైద్య నిపుణులు ఆపరేషను చేస్తున్నారు లైన్స్‌క్లబ్ ఆర్థికంగా నిర్వహిస్తున్నది ఆయుర్వేద కళాశాల విద్యార్థులు సహాయపడుతున్నారు

ప్రారంభోత్సవసభ ప్రారంభంలో క్లబ్ కార్యదర్శి శ్రీవై రామకృష్ణబాబు స్వాగతం చెప్పారు క్యాంప్ చైర్మన్ శ్రీ జి కృష్ణమోహనరావు వందన సమర్పణ చేశారు.

(వి. వి.)

గూడూరు తా॥ లో 7 గ్రామాల విద్యుదీకరణ

నెల్లూరు అక్టోబరు 4

నెల్లూరుజిల్లా చింతవరం మిస్లిస్టర్ స్కీమ్‌కింద గూడూరు తాలూకాలోని చింతవరం ఏరూరు గ్రామాలలో నేడు దీనాలకు విద్యుత్ మంత్రి శ్రీ జి రమణయ్య గత మంగళవారం ప్రారంభోత్సవం చేశారు.

గ్రామీణ విద్యుత్ కార్పొరేషన్ ఆర్థిక సాయంతో అమలు జరిగే ఈ పథకానికి ఇప్పటివరకూ రు. 7 5 లక్షలు ఖర్చయింది 7 గ్రామాలకు విద్యుదీకరణ జరిగింది. ముమ్మడి వరగలి గ్రామాల్లో నీడిపాలను శాసనమండలి స్పీకరు శ్రీ ఆర్ దశరథరామిరెడ్డి వెలిగించారు.

బొంబాయి దేశంలోని షెడ్యూల్డు కులాలు, జాతులు, ఆర్థికంగా వెనుకబడిన ప్రజల సహాయార్థం బడవ సంవత్సర ప్రణాళికలో 600 కోట్ల రూపాయలు పెట్టాలని కేంద్రం నిర్ణయించిందని హోం మంత్రి శ్రీ బహుగుణ నందిరెడ్డి విన్న ఇక్కడి జాతీయ సమైక్యత, సాంఘిక సేవా ఫోరంకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

అభ్యుదయ రచయిత లంతా సమైక్య పోరాటం సాగించాలి

"ప్రజాకవి మఖ్దూం సాహిత్యోత్సవం"లో దాశరథిపిలుపు

హైద్రాబాదు, అక్టోబరు 4

దేశంలో మితవాదులు, మతవాదులు, పాసిస్టువాదులు ఏకమవుతున్న తీరుగుణంలో ప్రజా దుష్టశక్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అభ్యుదయ కవులుగల రచయితలంతా తమ విభేదాలను విస్మరించి సమైక్యం కావాలని డాక్టర్ దాశరథి విజ్ఞప్తి చేశారు

ఈనెల 1 వ తేదీన హైద్రాబాదు అభ్యుదయ రచయితల సంఘ ఆధ్వర్యాన జరిగిన 'శ్రామిక ప్రజాకవి మఖ్దూం సాహిత్యోత్సవం" లో ప్రసంగిస్తూ పాసిస్టువ్యతిరేక పోరాటంలో మఖ్దూంను అదర్శంగా అనుకొని కవులంతా విజ్ఞులవాలని డాక్టరు దాశరథి అన్నారు.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో వందలాది సాహితీ అభిమానులతో క్రిక్కిరిసిన ఆ సభకు శ్రీమతి ఎరిమలా సోమేశ్వర్ అధ్యక్షత వహించారు

"మఖ్దూంలోని వేదన సున్నితమైన భావన సామాజిక వాస్తవికతతో ముడిపడి సార్వజనీనతను సంతరించుకుంది అటువంటి కవితా శక్తిని యువకులు అలవర్చుకోవాలి పరకలకలకు ధనస్వామ్యం శత్రువు అటువంటి ధనస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడిన శ్రామికవర్గ ఎత్తాత కవి మఖ్దూం' అని శ్రీమతి ఎరిమలా అన్నారు

మఖ్దూం సాహిత్యం రాజకీయ జీవితం యీ రెండింటితోను సన్నిహిత పరిచయంవున్న డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ప్రసంగిస్తూ మఖ్దూం కవిగా, రాజకీయ వేత్తగా వైరుధ్యం లేకపోయాడు ఇది అరుదైన అదృష్టం అన్నారు పిట్టుబడిదారీ వ్యవస్థ వ్యక్తిగత జీవితానికి, సామాజిక జీవితానికి మధ్య అగాధాన్ని, అభాతాన్ని సృష్టిస్తుంది జీవితపు వివిధ కోణాలన్నిటి స్పర్శిత చెందుతాడు రచయిత అటువంటి సామాజిక మరణ నుండి పుట్టవించిందే మఖ్దూం కవిత్వం నైజాం వ్యతిరేక పోరాటంలో మఖ్దూం పాలు పంచుకున్నాడు మఖ్దూం, దాశరథిలు యీ ఉద్యమం నుండే కవులుగా తమ గళాలను విప్పారు ప్రేమ - శ్రమ రెండూ మఖ్దూం కవితకు ఆలంబనం, అంతస్సూత్రంగా వుంటాయి ప్రజా పోరాటాలో పాల్గొన్న కవి మఖ్దూం అని డాక్టర్ గౌడ్ అన్నారు

కళాప్రపూర్ణ దాశరథి మఖ్దూం సాహిత్యం గురించి వివరిస్తూ "ఎప్పుడు అంధ్ర మహాసభ జిల్లాలో జరిగినప్పుడు మఖ్దూం యితర కవులకో కలసివచ్చారు ఆయన ఎంతో దిలీరంగా వుండే ఎరిపూర్వమైన వ్యక్తి మఖ్దూంది సవినీత హృదయమైనప్పటికీ కార్యరంగంలో వజ్రసంకల్పంగలవాడు. యుద్ధరంగంలో కవిత పుట్టువిచునంటాడు క్రిస్టోఫర్ కాడ్వెల్ ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా కాడ్వెల్, రాల్ఫ్‌ఫాక్స్ మొదలైన కవులెందరో కలాకాడలు పోరాడారు.

కార్యరంగంలో, రచనారంగంలో సమన్వయపరిచేసిన రచయితల్లో మఖ్దూం ఒకడు కార్మికులు, రైతులు కూలీలు వీరందరితో జీవితాన్ని పంచుకున్న మఖ్దూం కవిత భాషనీ ప్రాణాన్ని దాటి తన శక్తి ప్రసరిస్తుందని నిరాశ లర్పించాడు.

యువకవులు పర్వతి రామోదర్, సురేందర్, శ్రీధర్ రామ్‌రెడ్డి అజాదమ్, జాసి రాజమ్మ, కేశవ గౌహర్, సత్యం, గోవిందరాజు నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, రమణాదం, దిగుళ్ళ, తలకర్టి, మల్లిక్, బందారాలు కవితాగానం చేశారు

డాక్టరు దాశరథి తమ 'తిమిరంలో సమరం' కావ్యంనుండి 'సబల అయిన అబల' అన్న గేయం ఎలపించి సభనంటిన వుత్తేజ ఎరిచారు

హైద్రాబాదు ప్రజానాట్యమండలి వారు మఖ్దూం కవితలను గానం చేశారు సభారంభంలో శ్రీ ఏటూరి ప్రసాద్ ఎంస్ద ఆశయాల్ని, అరసం కార్యక్రమాన్ని వివరించారు శ్రీ అర్ వి రామారావు వందన సమర్పణ చేశారు, (పి పి)

రత్నకుమారికి వీడ్కోలు సభ

విజయవాడ అక్టోబరు 4

అంతర్జాతీయ మహిళా మహాసభలో పాల్గొనే నిమిత్తం భారత ప్రతినిధివర్గంలో పశ్చిమాలకి వెళ్తున్న కృష్ణాజిలా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి చలసాని రత్నకుమారికి నేడిక్కడి బందరు బిలింగ్స్‌లో జరిగిన మహిళల సభలో ఘనమైన వీడ్కోలునిచ్చారు

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా ఈ మహాసభ యీ నెల 20 నుండి 27 వరకు జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ రాజధాని బెర్లిన్ నగరంలో జరుగుతుంది

జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యాన జరిగిన ఈ వీడ్కోలుసభకు శ్రీమతి జోస్యభట్ల సుబ్బమ్మ అధ్యక్షత వహించారు

ఎంతో దేశాలనుండి వచ్చే అనేక మంది ప్రతినిధుల అనుభవాలను తెలుసుకునేందుకు యీ మహాసభ అవకాశం కల్పిస్తుందని, అట్టి అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని, వాటి నాధారంగా మహిళా వుద్యమాన్ని మరిత పటుతరంగా నిర్మించేందుకు ఆమె దోహదం చేయాలని ఎలువురు వక్తలు ఉద్ఘాటించారు.

కృష్ణాజిల్లా మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి బందరు రాజకుమారి జిల్లామహిళా నాయకురాలు శ్రీమతి జి సుందరమ్మ, పట్టణ మహిళా నాయకురాలు కోగంటి అన్నపూర్ణమ్మ, కొల్లి కస్తూరి, పట్టణ కమ్యూనిస్టు ఎమితి సహాయ కార్యదర్శి శ్రీ లంకా గోపాలరాజులు, జిల్లా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఏ. కిషోర్‌బాబు, పట్టణ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి కె శేఖర్‌బాబు, పట్టణకమ్యూనిస్టు నాయకులు కాట్రగడ్డ వెంకటనారాయణ, పట్టణ యువజన సమాఖ్య ఉపాధ్యక్షులు షేక్ నాజర్ వల్లీ మాట్లాడారు

బెర్లిన్ మహాసభ విజయాన్ని కాంక్షిస్తూ శ్రీమతి సుమిత్ర ఒక పాట పాడి వినిపించారు.

ప్రపంచ యువ మహిళా మహాసభకు హైమవతి

గుంటూరు, అక్టోబరు 4

అంతర్జాతీయ యువ మహిళా మహాసభలో పాల్గొనే నిమిత్తం రాష్ట్ర యువ మహిళా సమాఖ్యలు హైమవతి ఈ నెల 1 న యిక్కడినుండి బయల్దేరి వెళ్ళారు

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా ఈ యువమహిళా మహాసభ అక్టోబరు 7,8 9 తేదీల్లో మాస్కోలో జరగనుంది.

ఆర్థిక, రాజకీయ, సామాజిక, జీవితంలోని అన్ని రంగాల్లోనూ సమానత్వం. సమానమైన పనికి సమాన వేతనం, ఉద్యోగ విషయకంలో ఒకే విధమైన నిబంధనలు, విద్యావకాశాలు మొదలయిన సమస్యలపైన మహాసభ చర్చిస్తుంది

పెట్టుబడిదారీ దేశాల్లో వివక్షత శాంతి, ప్రజాస్వామ్యం జాతీయ స్వాతంత్ర్యం, సామాజిక ప్రగతికై సాగే పోరాటం మహాసభ ప్రధానాంశంగా వుంటుంది.

ఈ మహాసభను ప్రవంత ప్రజాతంత్ర యువజన సమాఖ్య తోడ్పాటుతో కామ్సొమోల్ నిర్వహిస్తుంది వివిధ దేశాలనుండి 400 మంది యువ మహిళా ప్రతినిధులు ఈ సభలో పాల్గొంటారు.

మనదేశంనుండివెళ్ళే అఖిల భారతయువజన సమాఖ్య ప్రతినిధివర్గానికి హైమవతి నాయకత్వం వహిస్తున్నారు.

రాష్ట్ర యువజన సమాఖ్య అధ్యక్షులు స్టాలిన్‌బాబు, గుంటూరుజిల్లా యువజన సమాఖ్య అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నిండవల్లయ్య, ఎ నాగేశ్వరరావు, గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి గంగాధరరావు, గుంటూరుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు గోపాల కృష్ణ, నాగేశ్వరావు ఇంకా అనేక మంది యువజన విద్యార్థి ప్రతినిధులు అమెకు వీడ్కోలిచ్చారు.

20 అంశాల కార్యక్రమానికి పూర్తితోడ్పాటు

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ తీర్మానం

విజయవాడ, అక్టోబరు 3

దేశంలో సామ్రాజ్యవాద అనుకూల, మతవాదశక్తులకు తలనలు భగ్నపరచుటకు ప్రకటించిన అత్యవసరపరిస్థితిని యిటీవల సమావేశమైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గం బలపరిచింది

సమావేశం అమోదించిన తీర్మానంలో యిలా వుంది

ప్రధాని ప్రకటించిన 20 అంశాల కార్యక్రమాన్ని లక్ష్యపెట్టుతోంది. ఈ 20 అంశాలలోని అంశాలు వ్యవసాయ కార్మికవర్గానికి చెందినవే ఇందుకై వ్యవసాయ కార్మిక సంఘం దశాబ్దాలుగా పోరాడింది పోరాడుతూంది ప్రధాని ప్రకటనలోని 20 అంశాల కార్యక్రమాన్ని అమలు జరిపించుటకు విస్తృత ప్రాతిపదికపై వ్యవసాయ కార్మిక వర్గాన్ని బ్యాలర్చి ఉద్యమాలను నిర్మించటానికి హెచ్చుగా అవకాశాలు ఏర్పడినవి ఈ కార్యక్రమం అమలు జరిపించుకొనుటకు రాజకీయ కుల, మత విభేదాలు పాటించకుండా అందరూ ముందుకు రావాల్సినదిగా కోరుతున్నాం.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు, పేదల రుణాలపై ఒక సంవత్సరం మారటోరియం ప్రకటన, కట్టు బానిసత్వ (వెట్టి) రద్దు, భూస్వాముల ఆక్రమణలోయున్న ప్రభుత్వ భూములు (బంజరు మొదలగునవి) మంచి భూస్వాములను తొలగించి పేదలకు పంచే కార్యక్రమం గ్రామాలలో పేదలు నివసిస్తున్న ఇండ్లనుండి వారిని లేపివేయకుండానూ, ఇండ్లస్థలాలు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారం – ఎస్. టి యు.

స్కీమ్ నెం. 81/75

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలు 1964 యొక్క 315 వ నిబంధన

